17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం | 11 జనవరి 2024 | పేజీలు 10

కళ్యాణదుర్గం నుంచి కచ్చితంగా
# ఎమ్మెల్యేగా పోటీ చేస్తాను
కాపు రామచంద్రారెడ్డి.



**రాయదుర్గం టౌన్ న్యూస్ :**
రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2009 ఎన్నికల్లో గెలుపొంది 2014 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నా కార్యకర్తలు నా అభిమానులు నాకు తోడుగా ఉన్నారని ఇప్పటికీ కూడా వైఎస్ ఆర్సిపి పార్టీ నాకు టికెట్ నిరాకరించడంతో నా కార్యకర్తల్లో నాపై అభిమానం పోలేదని ఏ పార్టీకి నేను ఎమ్మెల్యేగా నిలబడిన నాకు తోడుగా ఉన్నారన్నారు.కళ్యాణదుర్గం తాను ఎమ్మెల్యే గా పోటీ చేస్తానని నాకు మద్దతుగా ఏ పార్టీ టికెట్ వచ్చిన ఆపార్టీ కి సపోర్ట్ గా పోటీ చేస్తానని ఎమ్మెల్యే కాపు తెలిపారు. నేను ఇండిపెండెంట్గా పోటీ చేసిన నా అభిమానులు,కార్యకర్తలు నా వెంటే నీలుస్తారన్నారు. నేను కళ్యాణదుర్గం లో పోటీ చేసిన రాయదుర్గంలో నా వెంట నడిచిన కార్యకర్తలను చెయ్యి విడువనన్నారు.

మిగతా 2లో

ఆరేళ్ల నుంచి ఒక్క రూపాయి చెల్లించని వైనం
పట్టించుకోని అధికారులు
మాట వినని నిర్వాహకులు
చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

విద్యుత్ బిల్లులు చెల్లించని
## ఎంఆర్ఐ, సిటీస్కాన్ నిర్వాహకులు






నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓ వింత రోగం ఏళ్ల తరబడి వేధిస్తోంది. ఏమిటని ఆరా తీయగా 2017 సంవత్సరంలో ఓ సంస్థ ఆసుపత్రిలో ఎం ఆర్ ఐ సిటీ స్కాన్ నిర్వహించుకుంటామని అందుకు సంబంధించిన విద్యుత్ బిల్లులను తామే చెల్లించుకుంటామంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. మొదలెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కనీసం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా లక్షలకు లక్షల విద్యుత్ బిల్లులను బకాయి పడ్డ వైనం వెలుగు చూసింది. ఏమిటని ఆరా తీయగా దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎం ఆర్ ఐ స్కానింగ్ నిర్వహించేందుకు ప్రమోదిని డయాగ్నస్టిక్ సెంటర్ వారు 2017లో ఒప్పందం కుదుర్చుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆరేండ్లు అవుతున్న కేవలం రెండు లక్షల రూపాయలు విద్యుత్ బిల్లు చెల్లించి ఆ తరువాత ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా యథేచ్చగా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నారు. వీరికి తోడు 2018లో ఎస్ ఎల్ డయాగ్నస్టిక్స్ సెంటర్ వారు సిటి స్కాన్ ఇక్కడ ఏర్పాటు చేశారు.

మిగతా 04 ▸▸



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి
## విగ్రహాన్ని ఆవిష్కరిస్తా...
తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

అనుమతులు లేవంటూ చెప్పడం దౌర్భాగ్యం
జిల్లాలో ఉన్న విగ్రహాలకు అనుమతులు ఉన్నాయా
సోమవారం వరకు గడువు ఇస్తున్న లేదంటే తన కార్యకర్తలతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరిస్తాను
ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం తగదు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**
ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడంలో రాజకీయ జోక్యం తగదని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం మధ్యాహ్నం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. తొలి స్వాతంత్ర సమరయోధుడిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచి గుర్తింపు పొందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి ముసుగు తొడిగి ఉంచడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుతో ఈ దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



04



పేదల ప్రభుత్వాన్ని
## ఆశీర్వదించండి
- బాబు గ్యారంటీలను ప్రజలు నమ్మరు
- హిందూపురంలో వైసీపీ జెండాను ఎగర వేస్తాం
- వచ్చే ఎన్నికల్లో బాలకృష్ణకు ఓటమి తప్పదు
- పల్లె బాట సభల్లో మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి

04

**లేపాక్షి మేజర్ న్యూస్:**
పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసి మహిళా అభ్యున్నతకు అహర్నిశలు కృషి చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో జగనన్న మరల ముఖ్యమంత్రిని చేసుకుందామని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం పల్లె బాటలో భాగంగా లేపాక్షి మండలం లోని పులమతి, మానేపల్లి, సిరివరం, కంచిసముద్రం, మైదుగోళం, లేపాక్షి గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు



ఆడుదాం ఆంధ్రకు
## మెడికోలు
మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలు లో అనంతపురం మండల స్థాయికి అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల 2023వ బ్యాచ్ మెడికోలు మహాలక్ష్మి, వెన్నెల లు షటిల్ బ్యాట్మెంటన్ కు మురళి, విశాల్, పార్థసారథి, దీపక్ లు కబడ్డీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ముందుగా అంతర కళాశాలలకు అనంతపురం జేఎన్టీయూలో జరిగిన పోటీలలో మెడికోలు నెగ్గి,

మిగతా 02 ▸▸



సంక్షేమ ప్రభుత్వానికి
## అండగా ఉంటాం
ఎమ్మెల్యే సమక్షంలో వైకాపాలోకి పలువురు చేరిక

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని ఇందుకూరు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన పలు కుటుం బాల వారు బుధవారం ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సమక్షం లో ఇందుకూరు గ్రామంలో వైకాపాలోకి చేరారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కి. రాష్ట్రంలోని నిరుపేదలు అభాగ్యుల జీవితాలలో

మిగతా 03 ▸▸

## క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఉండాలి... కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి



**గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను జిల్లా పరిషత్ హైస్కులు మైదానం మరియు కరెంట్ ఆఫీస్ ఎదురుగా క్రికెట్ మ్యాచ్ పోటీలును నిర్వహించారు. ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీలను వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, సర్పంచ్ వరుకూటి సుబ్బమ్మ, సుధ్గాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథుల్నుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భం గా మండల కన్వీనర్,ఎంపీపీ, మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యు వతలో ఉత్తేజాన్ని నింపుటకు వారిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తియ్యడానికి క్షేత్రస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని వారు అన్నారు. యువతను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఓ మంచి కార్యక్రమం నిర్వహించినందుకు యువత సంతోషవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్, తాసిల్దార్ ఉషారాణి, ఈఓఆర్ డి వెంకట లక్ష్మమ్మ, పంచాయతీ సెక్రెటరీ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతును పరామర్శించిన బొంబాయి రమేష్ నాయుడు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివాసం ఉంటున్న కవలపల్లి రామలింగారెడ్డిని అనే రైతు బుధవారం వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు రామలింగారెడ్డి అనే రైతును పరామర్శించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఉన్న రైతు చికిత్స నిమిత్తం కర్నూల్ వెళ్లి వైద్య పరీక్షల అనంతరం బుధవారం నివాసం చేరుకున్నారని తెలుసుకున్న వైసిపి నాయకుడు తన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీసి ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చితంరెడ్డి బాల్రెడ్డి చౌదరి భాష పాల్గొన్నారు.

## సమ్మెకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణ ంలో గత నెల రోజులుగా తమ వివిధ డిమాండ్లతో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు నిరవధిక సమ్మెను కొనసాగించారు. ఇందుకు బుధవారం మండల టిడిపి కన్వీనర్ రుద్రమ నాయుడు, టిడిపి నాయకులు బొట్టు శేఖర్, గండికోట లక్ష్మణ్, మధురాజు పాటు టిడిపి నాయకులు మద్దతు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి న్యాయమైన కోరికలు తీర్చ వచ్చిన బాధ్యత వైసీపీ నాయకులపై ఎంతైనా ఉందన్నారు. కష్టానికి తగ్గ ఫలితం ఇవ్వకుండా వారిని బజారులో కూర్చోబెట్టడం సబబు కాదన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన జెసి దివాకర్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీ శివాలయం వీధి కోటవీధి కొండకింద కాలనీలో 4 కుట్టు మిషన్ కేంద్రాలను బుధవారం మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ప్రారంభించారు. టిడిపి సీనియర్ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి జ్ఞాపకార్థం ఈ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకం అన్నారు. అంతేకాక మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఎంతో అవసరమని వారికి భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని ప్రస్తుతం కాలమనుగుణంగా ఏదో ఒక వృత్తి చేతిలో ఉంటే మహిళలు ధైర్యంగా బతుకుతారని జేసీ దివాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, ఎస్సీ సెల్ కన్వీనర్ గండికోట, లక్ష్మణ్, చవ్వా, గోపాల్ రెడ్డి, వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల, నాగ శేఖర్, జిల్లా అధ్యక్షు డు మధురాజు, ఏపీ ఫైబర్ టెక్నీషియన్ చందు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి : గోవిందమ్మ, అనురాధ



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండల కేంద్రంలో 30వ రోజు యధావిధిగా దీక్షలు కొనసాగాయి. అందులో భాగంగా బుధవారం 30వ నంబర్ ఆకారంలో కూర్చుని నిరసన తెలపడం జరిగింది. అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే జివో ను ఉపసంహరించి, కనీస వేతనం సుప్రీం కోర్టు ప్రకారం గ్రాటివిటీ ప్రధానమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ, మండల నాయకులు రూప, అనురాధ, లలిత, ఎన్ లోకేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మండల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా వెలికి తీస్తున్న నేటి దినపత్రిక సూర్య

**వాస్తవాలకు ప్రతిరూపం "సూర్య" దినపత్రిక**

**సూర్య దినపత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్ష**

**సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్ శ్రీధర్ మూర్తి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వాస్తవాలకు ప్రతిరూపమే నేటి దినపత్రిక సూర్య అని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి వాటి పరిష్కారమే లక్ష్యంగా చొరవ తీసుకోవడం అభినందనీయమని ఉరవకొండ తహశీల్దార్ శ్రీధర్ మూర్తి అన్నారు. సూర్య దినపత్రిక పాత్రికేయులు తలారి శేఖర్ ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్ ను తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం సూర్య దినపత్రికను ఉద్దేశించి తహశీల్దార్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలికి చేస్తున్న సూర్య దినపత్రికను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. సూర్య దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వాస్తవాలను ప్రజల దగ్గరకు అందజేస్తున్న సూర్య యాజమాన్యం, బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ, పాత్రికేయులకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నేటి దినపత్రిక సూర్య మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ హరి ప్రసాద్, సి ఎస్ డి టి కంబక్క, ఎన్నికల విభాగం సీనియర్ సహాయకులు సాయి వంశీకృష్ణ, వీఆర్వోలు పెన్నోబులేసు, ఈశ్వర్ రెడ్డి, వెంకట్ నాయుడు, కృష్ణ కీర్తి, గౌసియా, భాస్కర్, తలారి గోపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం దుర్మార్గం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తమ వేతనాలు పెంచి అపరిష్కృతంగా ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 30రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని, అరకొర వేతనాలతో జీవించే వారిపై ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తూ నిరంకుశంగా ప్రవర్తించడం దుర్మార్గపు చర్యగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమోహన్, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, సిఐటియు అధ్యక్షురాలు నాగమణి మండిపడ్డారు. అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె బుధవారంతో 30వ రోజుకు చేరింది. స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని సిఐటియు నాయకులు రాజమోహన్, నాగమణి, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి సందర్శించారు. డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ను ప్రయోగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తక్షణం ఎస్మా ను ఉపసంహరించి సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి యూనియన్లు ట్రేడ్ యూనియన్ యాక్ట్ కింద నమోదయ్యాయని, అందువల్ల వేతనాల కోసం డిమాండ్ చేయడంతో పాటు వారికి సమ్మె చేసే హక్కు ఉందని వారు సూచించారు. సుప్రీంకోర్టు చెప్పినట్లుగా అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ ఇవ్వడంతో పాటు వారి ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అక్కాచెల్లెమ్మలంటూ ఎక్కడా లేని ఆప్యాయతను కొలుకబోస్తూ వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీ సేవలను అత్యవసర చట్టం పరిధిలోకి తెచ్చి మరీ ఎస్మా ప్రయోగించి ఉద్యోగాలను తొలగించే చర్యలు కు ఒడిగట్టడం సరికాదన్నారు. తక్షణమే అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధుసూదన్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె. ధనలక్ష్మి, శ్వేత నాగు, జ్యోతి, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, రంగమ్మ, తులసి, తులసి బాయ్, సరస్వతి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం నుంచి కచ్చితంగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తాను

మొదటి పేజీ తరువాయి

రాయదుర్గంలో నా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని తెలిపారు. పెనుకొండ వెళ్లి వస్తుం డగా మార్గమధ్యలో నీలకంఠాపు రంలో రఘువీరా రెడ్డి నీ కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నామని ఆయన నా గురువు తెలిపారు. మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు రాజకీయ శత్రువు మాత్రమే అన్నారు.

# ఆడుదాం ఆంధ్రకు మెడికోలు

మొదటి పేజీ తరువాయి

మండల స్థాయి పోటీలకు కబడ్డీ షటిల్ బ్యాట్మెంటన్ లకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. వైద్య విద్యార్థులు చదువుతోపాటు శారీరకంగా మానసికం గా దృఢంగా ఉండడానికి, ఒత్తిడిని తట్టుకోవడానికి క్రీడా పోటీలు ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. విద్యార్థుల యొక్క క్రీడా ప్రతిభను వెలికి తీసి వారికి ట్రైనింగ్ ఇస్తున్న కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ ను అభినందిస్తున్నా న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి, ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ బి.ఆర్ శ్యాంప్రసాద్, ప్రొఫెసర్లు డాక్టర్ సుచిత్ర శౌరి, డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు పునర్జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు విద్యార్థులను అభినందించారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు శ్రేయస్కరం

**రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకోవాలని, ఇంటి వద్ద ప్రసవాలు అంత సురక్షితం కాదని డాక్టర్ పావని తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్రానికి హాజరైన 64మంది గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు, మందు గుళికలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అందించే సేవలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సి హెచ్ ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ఎంబిసిపి గర్భవతులకు పోషకాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ పుట్టబోయే పిల్లలపై రక్తహీనత ప్రభావాన్ని వివరించారు. లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించి లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోరాదని గుర్తు చేశారు. అబార్షన్లు చట్టరీత్యా నేరమని అలాంటి చర్యలకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అయోడిన్ కలిగిన ఉప్పును వాడాలని తద్వారా మంచి మేధస్సు కలిగిన పిల్లలు పుడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్స్ జినతున్నిసా, ఎం ఎల్ హెచ్ పి హెబ్సియా, భారతి, రూప, ఏఎన్ఎం కోమల, అనూష, సలీమా , ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, సిఓ భగవాన్ దాస్ పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డు లోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపల్ అనిలా సిస్టర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులు అందరూ సాంప్రదాయ కొత్త దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోగి మంటలు వెలిగించారు. విద్యార్థులు బసవన్న, హరిదాసు వేషాలతో నృత్య ప్రదర్శన వేసి అందర్నీ అలరించారు. విద్యార్థులచే రంగవల్లిని, వివిధ రకాలతో విద్యార్థుల చేత గాలిపటాలను ఎగరవేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటే లా నిర్వహించడంపై పాఠశాల ప్రిన్సిపల్ కు ఉపాధ్యాయులకు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రూ.5వేలు ఆర్థిక సాయం చేసిన వైసిపి నాయకులు ఆంజిరెడ్డి



డి హిరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలో నాగలాపురం గ్రామంలో బడిగే ప్రహల్లాద ఆచారి(64) బుధవారం 8గంటలకు మృతి చెందడం జరిగింది. ఇతనికి వయసు రీత్యా ప్రభుత్వ పథకానికి అర్హత లేనందున విషయం తెలుసుకున్న ఏపీఐఐసీ చైర్మన్ ప్రజల కష్టం అతి దగ్గర నుంచి కష్టమేమిటో తెలిసి జనహృదయనేత జనం సేవే జనార్ధన సేవ ఏపీఐఐసి చైర్మన్ మెట్ట గోవింద్ రెడ్డి అతని అంతిమ సంస్కారం కోసం అతని భార్యకు బడిగే లక్ష్మీదేవికి వైఎస్ఆర్సిపి నాయకులు అంజిరెడ్డి ద్వారా 5000 ఇవ్వడం జరిగింది.

## ఆత్మీయ సమావేశంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి



డి హిరేహల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ పట్టణంలో ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి చిక్కనేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించి మరియు వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కణేకల్ పట్టణంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం చేయడమే మన లక్ష్యం అని, రాయదుర్గం నియోజకవర్గం ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో వుంటా అని ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు జడ్పీటీసీ, ఎంపీపీ మరియు మండలంలో ఉన్న ప్రతి గ్రామాల సర్పంచులు మరియు ఎంపీటీసీలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సి. మల్లికార్జున



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాజమండ్రిలో జరిగిన రైతు సంఘం రాష్ట్ర మహాసభలలో అనంతపురం జిల్లాకు చెందిన సి మల్లికార్జున ని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులుగా చిన్నప్ప యాదవ్ ,గోవిందు, వన్నారెడ్డి ,బండి రామకృష్ణ ,పీట్ల రామకృష్ణ, టి నారాయణస్వామి లలితమ్మ వెంకట్రాముడు, వెంకట నారాయణ, గోపాల్, నరసింహులు రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సి మల్లికార్జున మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రైతులను ఆదుకుంటానని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా రైతంగ సమస్యల పైన పోరాడి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు నాపై నమ్మకం ఉంచి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఓటమి భయంతోనే జనసేన గుర్తుపై తప్పుడు ప్రచారాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసిపి నాయకులు జనసేన ఎన్నికల గుర్తు గ్లాస్ గుర్తుపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ గతంలోనే జనసేనకు గ్లాస్ గుర్తు కేటాయించిందనీ, కనీస ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలలో అలజడి సృష్టించే దాని కోసం గాజు గ్లాస్ గుర్తు గురించి తప్పుడు ఆరోపణలు చేస్తూ లబ్ధి పొందాలని చూస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి లాగా ఇతర పార్టీలనో, గుర్తులునో జనసేన లాక్కోలేదని తెలుసుకో? రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఇతర పార్టీల ఎన్నికల గుర్తు గురించి తప్పుగా మాట్లాడుతూ గందరగోళం సృష్టించడం ఎంతవరకు సమంజసమన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళగిరి ఆఫీస్ కేంద్రంగా దాదాపుగా గత ఏడేళ్ల నుండి పార్టీ కార్యక్రమాలు నడుపుతూ ఉన్నది వాస్తవం కాదా? ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ శాశ్వత చిరునామా మంగళగిరి ఆఫీస్ కాదా? జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళగిరి ఆఫీస్ అడ్రస్ పెట్టి ఓటు నమోదు చేసుకుంటే దొంగ ఓటు అవుతుందా? అని ప్రశ్నించారు.వైసిపి పార్టీ లాగా జనసేన పార్టీ దొంగ ఓట్లు సృష్టించి వచ్చే ఎన్నికల్లో దొంగ ఓటుతో గెలవాలని తప్పుడు ఆలోచనలు మా పార్టీకి లేవన్నారు.

## టిడిపి వైపే రాయదుర్గం పట్టణ ప్రజలు



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పట్టణం ఎల్లప్పుడూ అండగా నిలబడిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పలువురు యువకులను ఆయన తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వెంకటస్వామి నాయుడు అధ్వర్యంలో 40 మంది యువకులు పార్టీలో రాయదుర్గం పట్టణ ప్రజలు చేరారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాయదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీకి 15 వేల మెజారిటీ తగ్గకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. 2014-19 మధ్యకాలంలో తాను రాయదుర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ రూపు రేఖలు మార్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇక్కడి ప్రజల పాతికేళ్ల కలను పట్టణ రహదారి విస్తరణ ద్వారా నెరవేర్చామని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో ముఖ్యంగా రాయదుర్గంలో వ్యాపారస్తులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోలేక పోతున్నారన్నారు. తన హయాంలో రాయదుర్గంలో శాంతి భద్రతలు అదుపులో ఉండేవని గుర్తు చేశారు. సంఘ విద్రోహ శక్తులను, దందాలకు పాల్పడేవారిని తానెప్పుడూ ప్రోత్సహించలేదన్నారు. టిడిపి హయాంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావాలంటే మళ్లీ తాను గెలవాలని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంతి, జిల్లా అధికార ప్రతినిధి పొరల్లా పురుషోత్తం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేషులు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు కడ్డిపూడి మహబూబ్ బాషా, ఇనాయత్ బాషా, కొండాపురం శ్రీనివాసులు, శ్రీరాములు, కోదండ, ఆనంద్, అనిల్ సింగ్, జయాపుత్ర, కోలోమీ జయాన్న, భాష, శివనంద, లక్ష్మి నారాయణ,వి.తిప్పేస్వామి, శ్రీధర్, చౌడప్ప , రాము,ఇషార్,లేపాక్షి, నాగ, ఆనంద్, రామంజి, గోవింద, పెద్దన్న, సంజీవ, మల్లేష్,బాబా నాగరాజు,నాగేంద్ర, భీమన్న, సినా, వి.మహేష్, హేమంత, ప్రభాకర్,రాము తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి

వెలుగులు నింప డానికి, సమాజంలో వారు గౌరవంగా జీవించడానికి వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని స్థాయిలో సంక్షేమ పథ కాలును జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కృషికి అండగా నిలవాలన్న ఆశ యంతో, పార్టీ విధివిధానాలు నచ్చి వైకాపా పార్టీ సభ్యత్వం స్వీకరించి నట్లు వారు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి, కొడవం డ్లపల్లి, ఇందుకూరు తదితర గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సాధన సభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రజ లకు వివరిస్తూ ఇందు కూరు గ్రామానికి రాగా అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కృపాకర్ రెడ్డి, రమణ మోహన్ రెడ్డి, వెంకట రఘునాథరెడ్డి, వెంగల్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి, తదితరులు భారీ ఎత్తున శాసనస భ్యునికి స్వాగతం పలికి అనంతరం పార్టీ సభ్యత్వం స్వీకరిం చారు. రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలోని నిరుపే దలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వలన లక్షలాది కుటుంబాలు జీవన ప్రమాణాలు పెరిగా యని, ప్రజలకు వైకాపా ద్వారాన్ని సంక్షేమ పథకాలు అందుతున్న విషయాన్ని గుర్తించిన పలువురు పార్టీలోకి చేరుతున్నారని, వారి ఆశలు నెరవేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, మాజీ మం డల కన్వీనర్ ఇందు కూరు నారాయణరెడ్డి, దొరికిల్లు చంద్ర, మండల కో ఆప్షన్ నెంబర్ చిన్న బాల ముని, సచివాలయాల కార్యదర్శి భాస్కర్, పలు పంచాయతీలు సర్పంచులు ఎంపీటీ సీలు, వైకాపా నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహశీల్దారు సిబ్బంది



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు, ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, డిఎస్పీ నరసింగప్ప లు బుధవారం వారి వారి కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య నిరంతరం ప్రజల ప్రక్షాన నిలుస్తూ అక్షరమనే ఆయుధం తో అవినీతి పై ఉక్కు పాదం మోపుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల ప్రక్షాళన నిలుస్తుంది అని అన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిఎస్పీ నర్సింగప్ప

## తగ్గుపర్తి, ఎర్రగుడి మార్గమధ్యలో బ్రిడ్జిని నిర్మించండి - బిజెపి నాయకుడు రాజేష్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి, తగ్గుపర్తి మార్గ మధ్యలోని ఉన్న పెద్ద వంక పై బ్రిడ్జి ని నిర్మించాలని బిజెపి నియోజవర్గ నాయకుడు కొనకొండ్ల రాజేష్ అన్నారు. రైతులతో వెళ్లి బ్రిడ్జిని పరిశీలించి, ఈ బ్రిడ్జిని ఉపాధి హామీ నిధులతో నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ఎంపీడీవో రామచంద్ర కు మండల బిజెపి నాయకులతో వెళ్లి వినతి పత్రం అందించారు. అనంతరం బిజెపి నాయకుడు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులకు చెందిన 75% భూములు ఆ వంకా మీదుగా పోవాల్సి ఉంటుందని, వర్షాకాలంలో వర్షం వస్తే ఆ వంక మీద రాకపోకలకు అవకాశముండదని, తమ పొలాలకు రైతులు పోవాలంటే దాదాపు 5 కిలోమీటర్లు చుట్టుకుని వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. ఈ సమస్యను మండల బిజెపి నాయకులు నా దృష్టికి తీసుకుని వచ్చిన తక్షణం గ్రామ రైతులు లను కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వన్నూరు స్వామి, మధు, గోబ్రా నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్లను ఆవిష్కరించిన....

**తహసిల్దార్ ఉషారాణి,ఎంపీపీ వెంకటనారాయణ**

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను తహసిల్దార్ ఉషారాణి, ఎంపీపీ వెంకట్ నారాయణ,బుధవారం తమ కార్యాలయాల్లో వేరువేరుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజా సమస్యలు వెలికి తీయడంలోనూ నిజాల నిర్భయంగా ప్రచురించడంలో సూర్య దినపత్రిక ముందు వరుసలో ఉందని వారు కొనియాడారు. సూర్య దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో సూర్య రిపోర్టర్ కృష్ణయ్య, బుదేడు మాజీ సర్పంచ్ రాజశేఖర్, మర్తాడు పంచాయతీ సెక్రెటరీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు తోనే రైతుల భవిష్యత్తుకు భరోసా : బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పంట చేనులను నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ రైతులతో, రైతు కూలీలతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ సరఫరా సక్రమంగా చేయలేకపోవడంతో వేరు శెనగ పంటలు ఎండిపోయినాయి, అలాగే వర్షాలు లేకపోవడంతో వేరు శెనగ పంటలు లేక రైతులు నష్టపోయినారని బాధను వ్యక్తం చేశారు. పంట కాలువలకు నీరు విడుదల చేయుటలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి, రైతులకు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేదని పేర్కొన్నారు. పంట నష్ట పరిహారం చెల్లింపులు కూడా వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదని బండారు శ్రావణి శ్రీ గారు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా అధికారం చేపట్టి, ప్రతి రైతుకు ఏటా అన్నదాత పథకం కింద రూ.20,000 లు ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సం. నికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళ కు నెలకు రూ.1,500 లు ఇవ్వబడును.తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థి కి ఏడాదికి రూ.15,000 లు ఇవ్వబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లా నాగరాజు, సామల మధు, గుత్తా హరి,రాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువతా తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తా

మొదటి పేజీ తరువాయి



జిల్లాలో ఉన్న విగ్రహాలకు అనుమతులు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో అనేకమంది రెడ్లు ఉన్నారని వారు ఎలాంటి ఉపయోగం లేకుండా విగ్రహాన్ని అడ్డుకోవడం రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. తాను సోమవారం వరకు గడువు ఇస్తున్నానని లేదంటే తన కార్యకర్తలతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరిస్తానని హెచ్చరించారు. తనను అడ్డుకునే దమ్ము ఉంటే అడ్డుకోవాలని సవాలు విసిరారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు వేటికి అనుమతి ఉందో అధికారులు గణాంకాలు చూపిస్తారా అంటూ వారిని ప్రశ్నించారు. కుల రాజకీయాలు చేయడం తనకు తెలియదని ప్రథమ స్వాతంత్ర సమరయోధుడి విగ్రహాన్ని అడ్డుకుంటున్న వారిపై తన పోరాటం ఉంటుందన్నారు. విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పేర్ల పై రగడ వచ్చిందని దీనికి నాలుగు పక్కల నలుగురి పేర్లు వేసుకొని ప్రారంభించాలని సూచించారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం తగదని హితవు పలికారు.

## విద్యుత్ బిల్లులు చెల్లించని ఎంఆర్ఐ, సిటీస్కాన్ నిర్వాహకులు

మొదటి పేజీ తరువాయి

ఆరేళ్లు అవుతున్న ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విద్యుత్ బిల్లును చెల్లించకుండా యథేచ్ఛగా అక్కడ కార్యక్రమాన్ని నిర్వహించేసుకుంటున్నారు. విద్యుత్ బిల్లులకు సంబంధించి అడిగే అధికారి లేకపోవడం ప్రతి నెల విద్యుత్ సూపర్వైజర్ వాటికి సంబంధించిన రీడింగ్ ను తీయడం అధికారులకు పంపడం తప్ప ఎలాంటి ఉపయోగం ఆసుపత్రికి ఆదాయం లేకుండా కొనసాగుతోంది.



### నెలకు ఆసుపత్రి విద్యుత్ బిల్లు రూ.18 లక్షలు

ప్రతినెల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి విద్యుత్ బిల్లులకు సంబంధించి నెలకు 18 నుంచి 20 లక్షల వరకు వ్యయం చేస్తుంది. వీటికి సంబంధించి ప్రతినెల ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర 6 వేల, యూనిట్ నుంచి 7 వేల యూనిట్లను వినియోగించుకుంటుంది. సిటీ స్కాన్ సెంటర్ వారు ప్రతినెల పదివేల యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించుకుంటున్నారు. వీటికి సంబంధించి సిటీ స్కాన్ సెంటర్ ప్రతినెల లక్ష రూపాయల వరకు విద్యుత్ బిల్లు చెల్లించాల్సి ఉంది. అదేవిధంగా ఎంఆర్ఐ స్కాన్ నిర్వాహకులు ప్రతినెల 70 వేల వరకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెల్లించాల్సి ఉంది. వీటి లెక్కల ఆధారంగా ఆసుపత్రికి దాదాపుగా ఈ ఆరేళ్ల కాలంలో కోటి రూపాయల వరకు వ్యయం రావాల్సి ఉండగా ఎలాంటి రూపాయి లేకుండా సంబంధిత నిర్వాహకులు యథేచ్ఛగా విద్యుత్ వినియోగించుకొని చేతులు దులుపుకుంటున్నారు.

### మతలబు ఏమిటో

ప్రతినెల ఎం.ఆర్.ఐ సిటీ స్కాన్ సెంటర్ల నుంచి 1,70,000 విద్యుత్ బిల్లు రావాల్సి ఉండగా దీనికి సంబంధించిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఏళ్ల తరబడి విద్యుత్ బిల్లు చెల్లించకుండా యథేచ్ఛగా కేంద్రాలను నిర్వహించుకోవడంపై మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. వీటికి సంబంధించి ఉన్నతాధికారుల ప్రమేయం ఏదైనా ఉందా లేక మధ్య వ్యక్తులు దీనికి సంబంధించిన వ్యయాన్ని లూటీ చేస్తున్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. దాదాపుగా ఒక కోటి రూపాయలు కేవలం రెండు కేంద్రాల నుంచే రావాల్సి ఉన్న నేపథ్యంలో ఎందుకు వాటిని అడిగేందుకు ఉన్నతాధికారులు వెనుకడుగు వేస్తున్నారు అనేది అర్థం కాని ప్రశ్నగా మారిపోయింది. దీంతోపాటు ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న క్యాంటీన్ నిర్వాహకుడు గత ఆరు నెలల క్రితం క్యాంటీన్ టెండర్ కోసం బకాయి పడ్డ రెండున్నర లక్షల రూపాయలను కేవలం అతని టెండర్ను బకాయి ఉన్నందుకు నిలుపుదల చేస్తారనే భయంతో ఆరు నెలల క్రితం చెల్లించాడు. తరువాత ఆరు నెలల నుంచి క్యాంటీన్ ను నిర్వహిస్తున్న విద్యుత్ బిల్లులకు సంబంధించి ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని దీనికి సంబంధించి బిల్లు కూడా అతను చెల్లించడం లేదని అంటున్నారు. సంబంధిత కేంద్రాల నిర్వాహకులపై విద్యుత్ బకాయిలకు సంబంధించి పూర్తి వ్యయాన్ని వసూలు చేయాలని కోరుతున్నారు.



## ఆదరించండి.. గెలుపును బహుమతిగా అందివ్వండి

**- వైకాపా ఎంపి అభ్యర్థి శాంతమ్మ**

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రం దాటి ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న ఆశీర్వాదంతో రాజకీయ రంగంలో అడుగు పెట్టాను ఆదరించండి ఆశీర్వదించి గెలుపును బహుమతిగా ఇవ్వండి అంటూ ఎంపి అభ్యర్థి శాంతమ్మ పార్టీ శ్రేణులను కోరారు. వైకాపా అధినేత జగన్ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా శాంతమ్మ ను ఖరారు చేసిన అనంతరం తొలిసారిగా ఆమె బుధవారం రాత్రి తొలిసారిగా మడకశిరకు విచ్చేసారు . ఈమె రాకను పురస్కరించుకొని పార్టీ శ్రేణులు పెల్లుబుకిన అభిమానంతో సాధారంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తొలుత పట్టణం లోనిఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తొలిసారిగ వచ్చిన ఎంపి అభ్యర్థి శాంతమ్మను పార్టీ శ్రేణులు తమ క్యాడర్ల వారిగా పరిచయం చేసుకు న్నారు. అనంతరం పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మడకశిర ప్రాంతానికి కొత్తగా వచ్చిన నన్ను ముందుగా కుటుంబ సభ్యురాలుగా భావించి నా గెలుపు మీ గెలుపుగా భావించి అందలం ఎక్కించాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనతో రాష్ట్రేతర ప్రాంతం నుండి వచ్చానాని నియోజక వర్గంలోని ప్రజలు నన్ను ఒక అక్కచెల్లెమ్మగా, ఇంటి ఆడ పడుచుగా నన్ను ఆదరించి గెలిపించాలని ఆమె వేడుకున్నారు. సమావేశంలో పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప, ఎంపిపి కవితా సత్యనారాయణ, సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ జయరాజ్, వైబి హళ్ళి బాలరెడ్డి, పత్తి కుంట దొడ్డయ్య,విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



## పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

మొదటి పేజీ తరువాయి

వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు.అనంతరం పలు వేదికలపై మాట్లాడిన మంత్రి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధిని అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తానని బూటకపు మాటలను ప్రజలు నమ్మరని ఆయన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో చేయలేని అభివృద్ధి ఇంకేం చేస్తారని ప్రజలకు తెలిసిపోయిందని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ,అలాగే హిందూపురంలో వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ జెండా ఎగరవేస్తాం, శాసనసభ్యుడు బాలకృష్ణ చుట్టం చూపుగా వచ్చి వెళ్లడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని వచ్చే ఎన్నికల్లో పురం ప్రజలే ఆయన్ను ఓడించి సినిమాలకే పరిమితం చేస్తారన్నారు. హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా దీపికమ్మను, పార్లమెంట్ అభ్యర్థిగా బోయ శాంతమ్మను వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున నియామకం జరిగిందని. ప్రతి కుటుంబానికి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిత్తూరుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, అనంతపురం ఉమ్మడి జిల్లా పరిషత్తు చైర్మన్ బోయ గిరిజమ్మ, మదనపల్లి మున్సిపల్ చైర్మన్ జింకాచలపతి, పార్టీ పరిశీలకులు రెడ్డిశ్వర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, మన్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, రెడ్డి జేపిసి చైర్మన్ జనార్ధన్ రెడ్డి, వెన్నపూస రవీంద్రరెడ్డి, మధుమతి రెడ్డి, జెడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపిలు అంజినరెడ్డి, నీలావతి, మండల కన్వీనర్ నారాయణస్వామి,సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రికెట్ క్రీడలు ప్రారంభించిన వైసిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర క్రికెట్ క్రీడను బుధవారం మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ప్రారంభించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో తొలుత జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆటగాళ్లతో ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని విజయవాడ స్వరాజ్ మైదానంలో నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ కాశప్ప, ఈవో ఎర్రి స్వామి తో పాటు ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, అవుకు రాజు, గుంత, తిరుపతి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న 'సూర్య'కు అభినందనలు

**– సూర్య డైరీని ఆవిష్కరించిన జనసేన సీనియర్ నాయకులు మంచి శివశంకర్**



కదిరి, మేజర్‌న్యూస్ : ప్రజలలో మంచి భావాన్ని వ్యక్త పరుస్తూ.. నిజాలను నిర్భయంగా రాస్తున్న 'సూర్య' దినపత్రిక ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు మరింతగా చేరువ కావాలని, సూర్య దినపత్రికకు పరిపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మంచి శివశంకర్ పేర్కొన్నారు. బుధవారం కదిరిపట్టణంలోని వారి స్వగృహంలో 2024 నూతన సంవత్సర సూర్య దినపత్రిక డైరీని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక వాస్తవాలను ప్రచురిస్తూ.. ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తోందని కొనియాడారు. రానున్న రోజులలో మరింత ప్రజలకు చేరువ కావాలని జనసేన పార్టీ నేతగాకోరుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే పత్రికా యాజమాన్యానికి, పాత్రికేయులకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగానే కదిరి సూర్య దినపత్రిక ఆర్‌సీ ఇన్‌చార్జ్ ఫారుక్ జనసేన నాయకులు మంచి శివశంకర్‌కు దుశ్శాలువ కప్పి, పూల మాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిన్నపరెడ్డి, కదిరి వార్త ఇన్‌చార్జ్ సాధిక్, పాత్రికేయులు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రముఖులు





బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో గురువారం నేటి దినపత్రిక సూర్య కాలమానాన్ని ఎస్సై నరసింహుడు మరియు బిల్డర్ వెంకటేష్ ఆధ్వర్యంలో సూర్య కాలమానాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి సమాజంలో మరింత ప్రజలకు చేరువై దినదిన అభివృద్ధి చెందుతూ అధికారులకు మరియు ప్రజలకు వారి దగ్గర ఉండాలని మరింత అభివృద్ధి చెంది మంచి స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూర్య పత్రికను ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గణేష్ ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన తెదేపా నాయకులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : స్థానిక బుక్కపట్నంలో తెదేపా నాయకులు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడు తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిల ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియ జేయడంలొ నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెస్తున్న నేటి దినపత్రిక సూర్య మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య గౌడ్ సామకోటి ఈశ్వర గొర్ల చెన్న కృష్ణ మాజీ ఎంపీపీ బాలు బండి మంజు చింతకాయల శ్రీరాములు చెన్న కృష్ణ హరి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి హుండీ ఆదాయం లెక్కింపు..



మడకశిర మేజర్ న్యూస్ : పట్టణంలో వెలసిన స్వయం భునేశ్వర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ం హుండి లెక్కింపు ను గురుస్వామి కరియప్ప స్వామి నేతృత్వంలో అయ్యప్ప స్వాములు నిర్వహించారు. మండల కాల వ్యవధిలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు , భక్తజనం శబరి సుడుకి మొక్కుబడుల రూపేణ హుండీలో కానుకలను సమర్పిస్తు రావడం పారి పాటిగా మారింది. ఈ నేపత్యంలోనే అయ్యప్ప ప్రితి ప్రదమైన బుధవారం నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపును చేపట్టారు. 2023 - 2024 సంవత్సర రంకు సబంధించి మండల కాల వ్యవధిహుండీ లెక్కంపు ద్వారా రూ 91,600 లు ఆలయం కు ఆదాయం చేకూరినట్లు కమిటి నిర్వహకులు తెలిపారు.

## నూతనంగా రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే..



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆర్కే రోడ్డు నుండి వంకమద్ది వరకు రూ. 292 లక్షల రూపాయలతో నూత నంగా నిర్మించిన తారు రోడ్డు ను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి బుధ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా 135 గ్రామా లకు రోడ్డు సౌకర్యా లను కల్పించామన్నారు. వంద సంవత్సరాల మన్నికతో 30 సంవత్సరాలలో వేయ నటువంటి రోడ్లను వేసి చూపించామన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నన్ని రోజు ఎక్కడ కూడా గంపడం మట్టిని కూడా వేసిన దాఖలాలు లేవు అన్నారు. అంతేకాకుండా జన్మభూమి కమిటీలు అంటూ జనాలను పీక్కుతినే కార్యక్రమాలు చేశారని, ఈనాడు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నిటికి స్వస్తి చెబుతూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా నేడు ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చారన్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేక లేనిపోని అబద్దాలతో బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారన్నారని, వారిని ప్రజలే తిప్పి కొట్టాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు, అధికా రులు, అభిమానులు పాల్గొన్నారు.

## బెరాక ఆశ్రమానికి 500 లీటర్ల వాటర్ ట్యాంక్ అందజేత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర సమీపంలోని గొటుకూరు దగ్గర ఉన్న బెరాకా ఆశ్రమంలో వృద్ధులకు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా.. టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షుడు, వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సిమెంట్ పోలన్న, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు దళవాయి వెంకటనారాయణ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లను , ఆశ్రమానికి అవసరమైన 500 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న జయంతిని ఈ ఆశ్రమంలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, వడ్డే ఓబన్న మొట్టమొదటి స్వాతంత్ర సమర యోధుడని, అప్పట్లో బ్రిటిష్ వారితో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడి బ్రిటిష్ వారి ఖజానాను కొల్లగొట్టి ప్రజలకు పంచి పెట్టిన వడ్డే ఓబన్న మా జాతి బిడ్డ కావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ జయంతి సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నామని, అలాగే వడ్డే ఓబన్న ఆత్మకు శాంతి కలగాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రార్థన చేయించి.. వడ్డెర్లందరూ నేడు జరగబోయే వడ్డే ఓబన్న జయంతిని వడ్డెర్లందరూ ఘనంగా జరుపుకోవాలని కోరారు. 2024 ఎన్నికల్లో పోటీ చేస్తున్న వడ్డే సిమెంట్ పోలన్న, దలవాయి వెంకటనారాయణ ఘన విజయం సాధించాలని ప్రార్థన చేయించారు. అలాగే వడ్డెర్లందరూ కలసి వడ్డెర్లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్టి జాబితాలో చేర్చింతవరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వడ్డే వెంకటరాముడు, వడ్డే పుల్లన్న, వడ్డే సత్యమయ్య, వెంకటేష్, కొండన్న, వడ్డే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి విశేష స్పందన



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** పుట్టపర్తి శాసనసభ సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ దగ్గర క్రీడా మైదానంలో ఆడదామా ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బుక్కపట్నం ఎస్సై నరసింహుడు మాట్లాడుతూ క్రీడాకారులు శాంతియుతమైన వాతావరణంలో స్నేహపూర్వకంగా మెలగాలని ఆవేశాలకు లోను కాకుండా ఆటని ఆటలా ఆడాలని సూచించారు ప్రతిభావంతులని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా చక్కటి అవకాశం కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు ఎంపీడీవో జి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో చాలామంది ప్రతిభావంతులు అవకాశం లేక పల్లెలకు పరిమితమయ్యారని ఆడదామా ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతిభావంతులు గ్రామాల నుంచి జాతీయస్థాయి వరకు ఆడే అవకాశం ఉందని ప్రతిభావంతులకి ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ మార్గదర్శకం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి శ్రీనివాసులు ఏఎస్ఐ ఏవియన్ రమణ వైస్ ఎంపీపీ పార్వతీ పతంజలి బుకపట్నం మేజర్ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి, రాజు , యువ నాయకులు చిత్ర నారాయణ స్వామి, పిడిలు నాగరాజు, ఉషారాణి, పిఈటిలు స్వర్ణ నవత క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు పురుషుల, మహిళల జట్లు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 14 వరకు తెలంగాణలోని జనగామలో జరిగే సౌత్ జోన్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పురుషుల, మహిళల జట్లు బయల్దేరి వెళ్లాయి. అనంతపురం ఆర్డిటి క్రీడా మదనంలో జరిగిన శిక్షణ శిబిరం బుధవారం సాయంత్రం ముగిసింది. ముఖ్య అతిథిగా ఏపీ సాఫ్ట్బాల్ సంఘం సీఈఓ వెంకటేశులు, రాష్ట్ర కార్యదర్శి సి.నాగేంద్ర హాజరయ్యారు. సీఈఓ వెంకటేశులు మాట్లాడుతూ సౌత్ జోన్ పోటీలలో విజయం సాధించి భారతదేశంలో మన దక్షిణాది రాష్ట్రాల సత్తా చాటాలని ఈ ఆకాంక్షించారు. సౌత్ జోన్ సాఫ్ట్బాల్ క్రీడాకారులు దేశంలోని మిగతా జోన్లకు ధీటుగా విజయాలు సాధించి మన దక్షిణాది రాష్ట్రాల సాఫ్ట్బాల్ క్రీడాకారులు సత్తా చాటుతున్నారన్నారు. ఏపీ సాఫ్ట్బాల్ క్రీడాకారులు వివిధ టోర్నమెంటులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారు. క్రీడాభివృద్ధి కోసం ఆర్డిటి సంస్థ ఎనలేని కృషి చేస్తున్నదని ఏపీ సాఫ్ట్బాల్ సంఘం తరపున ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచూ ఫెర్రర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలలో విజయంతో తిరిగి రావాలని క్రీడాకారులందరికి క్రీడాభినందనలు తెలియజేశారు. కోచ్‌లు బద్రి,సాయి, సింహాద్రి, రమేష్ పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉపసర్పంచ్



బత్తలపల్లి మేజర్ న్యూస్: నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను బుధవారం ఉప సర్పంచ్ గోపీనాథ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలు మందలను పొందుతున్న సూర్య నేటి దినపత్రిక ముమ్ముందు మరింత ప్రజలకు చేరువై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడిమింటి హసన్ సాబ్, రామాంజనేయులు పాల్గొన్నారు

## టిడిపి నూతన పట్టణాధ్యక్షులకి పలువురు అభినందనలు



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా చేనేత వర్గానికి చెందిన పరిశే సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. రెండు రోజుల క్రితం జరిగిన పరిటాల శ్రీరామ్ పాదయాత్ర ముగింపు రోజున బహిరంగ సభలో పరిశే సుధా కర్ పేరును ప్రకటించారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ విధేయుడుగా ఉంటూ ఆ పార్టీ గెలుపు కోసం తమ వంతు కృషి చేశారు. టౌన్ బ్యాంక్ అధ్యక్షులు కూడా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. వీటన్నింటి పరిగణలోకి తీసుకున్న పరిటాల శ్రీరామ్ పట్టణాధ్యక్షునిగా అందరు ఆమోదయోగ్యం మేరకు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మిగిలిన కమిటీని త్వరలోనే నియమిస్తున్నట్లు పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. కాగా పరిషే సుధాకర్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన టిడిపి నాయకులు బిల్ల రవి అత్తర్ రహీం మాదన సుబ్బయ్య మాదన ఉమామహేశ్వరి స్వర్ణకుమారి ఆచారి తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శిగా గడ్డం సుబ్రహ్మణ్యం



బత్తలపల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన గడ్డం సుబ్రహ్మణ్యం అనం తపురంలోని వారి నివాసం లో ఉమ్మడి అనంతపురం సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ మర్యాదపూ ర్వకంగా కలిసి గజమాల శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయ డానికి ప్రతి ఒక్కరూ సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## జాగృతి సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

ఉరవకొండ, రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ నిర్వహించిన జాగృతి సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు గెలుపొందడం ప్రశంసనీయమని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వై. సురేష్ బాబు తెలిపారు. బుధవారం జాగృతి సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ వై. సురేష్ బాబు ఆధ్వర్యంలో బహుమతులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని చిన్న ముష్టూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో అంతర్జాలము ద్వారా వచ్చిన ప్రశ్న పత్రంతో రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ జాగృతి సాంస్కృతిక పోటీల్లో భాగంగా పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ వై. సురేష్ బాబు తెలిపారు. 2024 ఫిబ్రవరి 9 న పరీక్ష నిర్వహించగా, ఫిబ్రవరి 10వ తేదీ అధ్యాపకులు ఫలితాలను ప్రకటించినట్లు చెప్పారు. కళాశాల నుంచి 15 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా ఉరవకొండ పాలిటెక్నిక్ విద్యార్థి దుర్గా విష్ణు (3సం.ల డీ ఈ ఈ ఈ) విజేతగా నిలిచినట్లు తెలిపారు. విజేతగా నిలిచిన దుర్గా విష్ణుకు ప్రిన్సిపల్ వై సురేష్ బాబు, అధ్యాపక బృందం బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ యూత్ డే ( వివేకానంద జన్మ దినం ) సందర్భంగా చేపట్టినట్లు చెప్పారు. ఈ నెల 12 వ తేదీన వివేకానందుడు జాతికి అందించిన సందేశాలను అధ్యాపకులు తెలియజేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కె. వెంకటేష్ నాయక్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం డాక్టర్ ఎన్. సులోచన, కళాశాల ప్రాంగణ, శిక్షణ అధికారి ఎస్. అలీహాప్ హుస్సేన్ పాల్గొన్నారు.



## బీసీలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ - మాజీ ఎమ్మెల్యే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పాత తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యం లో పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్య అతిథులు గా సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బీకే పార్థసారధి మడకశిర నియోజ కవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి, హిందూపురం పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ హాజరై జయహో బిసి చైతన్య రథాలను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం పార్థసా రథి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడింది తెలుగుదేశం పార్టీ మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత నందమూరి తారక రామారావుది, అనంతరం రిజర్వేషన్లను పెంచి పదవుల్ని ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది, అంతేకాకుండా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడుదని కొనియాడారు.

అనంతరం వైయస్ఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను నీరుగార్చిన ద్రోహి జగన్మోహ న్ రెడ్డి అంటూ మండిప డ్డారు. ఇటువంటి తరుణంలో బీసీలందరూ ఏకతాటిపై ఉంటూ వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి అండగా ఉండి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అంటూ అన్ని వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాల ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కురుబ సాధికారిక కన్వీనర్ గంగలకుంట రమణ, కుమ్మర శాలివాహన కన్వీనర్ పోతులయ్య, వక్కలిగల కన్వీనర్ పాండురం గప్ప, అన్ని బీసీ కులాల రాష్ట్ర టిడిపి సాధికారిక సమితి, డైరెక్టర్లు, అన్ని బీసీ కులాల అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ బీసీ కులాల కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వైసీపీ ప్రభుత్వం..

**- మున్సిపల్ కార్మికులకు నిరసనకు మద్దతుగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ సంఘీభావం**

**- కంపులో కాపురాలు ఎలా చేయాలంటున్న స్థానికులు**



పెనుకొండ, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గం పెనుకొండ మున్సిపాలిటీ లోని పలు వార్డులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పర్యటించారు. మున్సిపాలిటీ లోని మున్సిపల్ కార్మికులు నిరసన తెలియ చేస్తుండగా వారికి సవితమ్మ తెలుగుదేశం పార్టీ తరపున సంఘీభావం తెలియజేశారు. అనంతరం వార్డుల్లో తిరుగుతూ ఎక్కడ చూసినా చెత్త చెదారంతో నిండిపోయింది. కనీసం వాళ్ళ డిమాండ్ల కూడా తీర్చలేని అసమర్థ వైసీపీ ప్రభుత్వం అని తెలియచేశారు. కంపు భరించలేకుండా పోతు న్నాం పెనుకొండలో ఎటువైపు చూసిన రోడ్ల పైన చెత్త చేదారంతో నిండిపోయింది. ముక్కు మూసుకుని నిరసన తెలియచేశారు. ఎటువైపు చూసినా రోడ్లపైన చెత్త కనబడుతుంది కంపు భరించలేక పోతున్నామంటూ స్థానికులు వాపోతున్నారు. వైసీపీ ప్రభుత్వంకు మున్సిపల్ చైర్మన్, కమిషనర్కు ఒకటే తెలియజేస్తున్నాం, 4రోజుల్లో పట్టణంలోని చెత్త చెదారంను తీసివేయకపోతే ప్రజల భాగస్వామ్యంతో మేమె శ్రమదానం చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో దొంగలు పడ్డారు..

పరిగి, మేజర్ న్యూస్ : మండలంలోని ధనాపురం జడ్పీ హైస్కూల్లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఏడు బస్తాల బియ్యం మరియు నాలుగు ఐరన్ తలుపులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై నరేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే చోరీ జరిగిన ఘటనా స్థలానికి క్లూస్ టీం సిబ్బంది వచ్చి వేలి ముద్ర లు సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



## కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం..

**- తెలంగాణకు చెందిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు**



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం మొరంపల్లి క్రాస్ వద్ద చిలమత్తూరు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా బాగేపల్లి వైపు నుంచి వస్తున్నటువంటి ఒక టాటా ఎసిఇ వాహనంను ఆపి తనిఖీ చేయగా అందులో ఒక అట్ట బాక్సు ఉండి అందులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం రెడ్ వైన్ మద్యం 6 బాటిల్స్ (750ఎంఎల్) మరియు 2జిన్ బాటిల్స్ (750ఎంఎల్) ఉన్నాయని, వాటిని స్వాధీనం చేసుకోని, అలాగే తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు అయినటువంటి శ్రీకాంత్, గంగాధర్ లపై కేసు నమోదు చేసి, టాటా వాహనాన్ని సీజ్ చేసి దర్యాప్తు చేపట్టామని చిలమత్తూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

## రొద్దంలో 'ఆడుదాం ఆంధ్ర'

రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం మండల కేంద్రంలో జెడ్పి హైస్కూల్ గ్రౌండ్ నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మండల లెవల్ కి ఎంపికైన క్రీడాకారులకు రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించిన యం.పి.పి చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి వారి ప్రతిభను సచివాలయ పరిధినుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి తీసికెళ్లి క్రీడలపట్ల వారికున్న ప్రతిభను సానబట్టి మన దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఇలాంటి క్రీడలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొన్న నిర్ణయం చాలా గొప్పదని యం.పి.పి. కొనియాడడం జరిగింది. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మన మండ లం నుండి రాష్ట్ర స్థాయిలో ఆడాలని అవార్డులు తీసుకోవాలని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి. చంద్ర శేఖర్, స్థానిక సర్పంచు రూప, పెనుకొండ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కలిపి శ్రీనివాసులు, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ నరసయ్య, యం.పి.డి.ఓ. రాబర్ట్ విల్సన్, పిఈటిలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీలు, పాల్గొన్నారు.



# 150 మందికి కంటి వైద్య పరీక్షలు



అగళి మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆర్డిటి ఆడిటోరియం లో బుధవారం జడ్పీటీసీ ఉమేష్ ఆధ్వర్యంలో బెంగుళూరు కు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్యులు 150 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన 150 మంది వైద్య పరీక్షలో 50 మందికి కంటి పరీక్షలు అవసరమని డాక్టర్లు గుర్తించారు వీరిని ప్రత్యేక బస్సులో బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రికి శస్త్ర చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు.. మండల ప్రజలు ఎలాంటి ఖర్చు లు లేకుండా శస్త్ర చికిత్స లు అందించడంతో ప్రజలు జడ్పీటీసీ ఉమేష్ చేసిన సేవలను కొనియాడుతూ అభినందిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా దాదాపు 500 మంది వరకు కంటి శస్త్ర చికిత్స లు చేయించినట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. అదేవిదంగా గతంలో వైద్యాపరీక్షలు నిర్వహించిన 70 మందికి కంటి అద్దాలను ఈసందర్బంగా పంపిణి చేశారు. మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి వైద్యాపరీక్ష లు నిర్వహించడం మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈకార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం.. కేసు నమోదు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సున్నంపల్లి క్రాస్ వద్ద బుధవారం ఉదయం ఖచ్చితమైన సమాచారంతో కర్ణాటక మద్యం తరలిస్తున్న తిప్పన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకు న్నట్లు ఎస్సై మల్లికార్జు న రెడ్డి తెలిపారు. ఏంటి తెలిపారు సదర వ్యక్తి నుండి 96 టెట్రా స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సదరు ముద్దాయి పై కేసు నమోదు చేసి జరిగిందని పోలీసులు తెలిపారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మైదుగోళం, కంచిసముద్రం గ్రామాలలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఈఓఆర్డి శివన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి పాల్గొని వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన చేయాలనే ధ్యేయంతో మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలను తీసుకొచ్చి ప్రతి పేదవాడు బాగుపడేలా ఆయుష్మాన్ భారత్ ,పిఎం కిసాన్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి జల్జీవన్ పథకం, ప్రధానమంత్రి సడక్ యోజన, ప్రధానమంత్రి కళ్యాణ్ అన్న ఇలా ఎన్నో పథకాలు తెచ్చిన ఘనత మన మోడీ కి దక్కుతుందని, ఈ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడం కోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించడం జరిగింది అని ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ అందులో ఏవైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకునే విధంగా అర్హులందరికీ సమానమైన న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మండల ఉపాధ్యక్షులు వెంకటేశ, జిల్లా నాయకులు బాబు ప్రసాద్, అసెంబ్లీ కోకోన్ విన్నర్ వెంకట శివప్ప,సీనియర్ నాయకులు బద్రి ,వార్డ్ మెంబర్ యశోదమ్మ, మండల నాయకులు కే నారాయణ, శివకుమార్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

## - ఎంపీడీవో మునెప్ప పిలుపు



అమడగూరు, మేజర్ న్యూస్ : గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కేంద్ర ప్రభు త్వం నిరుపేదలకు పలు సంక్షేమ పథకాలు అందించిందని వాటిని లబ్ధిదారులకు తెలియజేయాలని ఉద్దేశంతో వికసిత్ భరత్ సంకల్ప యా త్రకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందులో భాగంగా మండలం లో ఈనెల 11నుంచి 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడివో మునెప్ప తెలిపారు. ఈనెల 11న పూలుకుంటపల్లి, తుమ్మల, 12న గుండువారిపల్లి, ఆమడగూరు, 13న చీకరేవులపల్లి, చిన్నగానిపల్లి, జేకేపల్లి, 14న, కొట్టువారిపల్లి, కుసముద్రం, మహమ్మ దాబాద్ గ్రామ పంచా యతీలోని ఆయా గ్రామ సచివాలయా లలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదా రులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో మునెప్ప కోరారు.

# ఆర్థిక సాయం అందజేసిన నాయకులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే.పూలకుంటలో టిడిపి కార్యకర్త ఆదెప్ప సతీమణి నిర్మలమ్మ బుధవారం ఉదయం మృతి చెందారు. టీడీపీ నాయకులు లక్ష్మీపతి నాయుడు భౌతిక ఖాయానికి నివాళు లుర్పించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. శ్రీనివాసులు, మల్లికార్జున, రాజు, హరి, బాబా పక్రుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆడదాం ఆంధ్ర క్రీడ పోటీలను బుధవారం ఎంపీడీవో రవి ప్రసాద్,ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు,ఎంపీపీ రేణుక కామ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ వన్ అగళి,గ్రౌండ్ టు మధు డి గ్రామంలో విద్యార్థులకు క్రికెట్, బ్యాడ్మింటన్, కబడ్డీ,వాలీబాల్ కోకో పోటీలను నిర్వహించారు. గ్రౌండ్ వన్ అగళి హై స్కూల్ మైదానంలో క్రికెట్ పోటీలో అగళి, ఇరిగేపల్లి జట్లు తలపడగా అగళి జట్టు విన్నర్ గాను, రాగే లింగన పల్లి, కోడిపల్లి జట్లు తలపడగా కోడిపల్లి జట్టు విన్నర్ గాను, హెచ్ డి హళ్లి, పి బ్యాడిగెర జట్లు తలపడగా హెచ్ డి హళ్లి జట్టు విన్నర్ గాను, బ్యాడ్మింటన్ పోటీలో బాలికల విభాగంలో అగళి,కోడి పల్లి జట్లు తలపడగా అగళి జట్టు విన్నర్ గాను,బాలుర విభాగంలో ఇరిగేపల్లి, అగళి జట్లు తలపడగా అగళి జట్టు విన్నర్ గాను, కబడ్డీ పోటీలో అగళి, ఇరిగేపల్లి జట్లు తల పడగ అగళి జట్టు విన్నర్ గాను, వాలీబాల్ పోటీలో అగళి,ఎచ్ డిహళ్లి జట్లు తలపడగా అగళి జట్టు విన్నర్ గాను నిలిచాయి. గ్రౌండ్ టు మధు డి హై స్కూల్ మైదానంలో క్రికెట్ పోటీలో మధుడి, రావు డి జట్లు తలపడగా మధుడి జట్టు విన్నర్ గాను, ఇనగలూరు, హ ళ్ళి కె ర జట్లు తలపడగా ఇనగలూరు జట్టు విన్నర్ గాను, నరసాంభూది,ఇనగలూరు జట్లు తెలపడగా నర్సాంభూది జట్టు విన్నర్ గాను, వాలీబాల్ పోటీలో మధు డి, ఇనగలూరు జట్లు తలపడగా మధుడి జట్టు విన్నర్ గాను నిలిచింది.. ఈ క్రీడా పోటీలో పీఈటీలు నారాయణస్వామి, శ్రీదేవి, కమలరాజు, ప్రతిభ ఇజాజుల్ల, సెక్రటరీలు పణి రాజు, రంగనాథ్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో

# వర్గపోరు లేదు..

## - మాజి జడ్పీ చైర్మన్ పూల నాగరాజు



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. తన కుల దేవత అయిన అమ్మవారు మొక్కు చెల్లించుకునేందుకు మాత్రమే విందు ఏర్పాటు చేస్తున్నామని ఎలాంటి వర్గ పోరు మద్యమాల్లో కాదని విమర్శించారు. సోషల్ మీడియా పత్రికా రంగాల్లో ప్రజల్లో చర్చించుకుంటున్న టిడిపి వర్గపోరు అలా ఉండాలని కేవలం తన మొక్కుబడి కోసం మాత్రమే ఈ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని బదులిచ్చారు. ఈ విందుకు మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు , మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ఆహ్వానించడం జరిగిందని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. తను 40 సంవత్సరాలుగా టిడిపి పార్టీలోనే ఉన్నానని రాయదుర్గంలో ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇచ్చిన తన పూర్తి మద్దతు తెలుపుతానన్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులకు మాజీ జడ్పీ చైర్మన్ పూల నాగరాజుకు మధ్య ఎలాంటి విభేదాలు వర్గ పోరు లేదని తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :
పట్టణం లోని మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవరం 16 రోజులకు చేరుకుంది. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరంలో ప్రభు త్వం మున్సిపల్ కార్మి కుల పట్ల అనుస రిస్తున్న మొండి వైఖరిని విడిచి, పెరుగు తున్న ధరలకు అనుగు ణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని నినాదాలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు బాల కృష్ణ , సూరి,జనార్ధన్, చెన్న కృష్ణ, రాజేష్, చంద్రప్ప రాజు, రామా నుజులు, జగన్మోహన్, బాబ్జాన్, ముస్తాక్ తదితరులు పాల్గొ న్నారు.




# భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం..



తాడిమర్రి మేజర్ న్యూస్ : గ్రామంలో బుధవారం నాడు నుండి మడుగు హర్ష ఆధ్వర్యంలో పలు కాలనీలలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మన ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చడానికి మన సమస్యల పరిష్కారం నాకు బంగారు భవిష్యత్తు కోసం సైకిల్ గుర్తుకే ఓటు వేసి చంద్రబాబును గెలిపించాలని వారు ఇంటింటా ఓటర్ల అభ్యర్థిస్తూ బాబు షూటింగ్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి కుల్లాయి రెడ్డి మురళి గౌడ్ సుధాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన..

అగళి, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆర్డిటి ఆడిటోరియం భవనం నందు బుధవారం జడ్పీటీసీ ఉమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు 150 మంది కి వైద్యా పరీక్షలు నిర్వహించగా 50 మందిని ఎంపిక చేశారు . గడచిన నాలుగు నెలల్లో మండలకేంద్రంలో 4 సార్లు ఉచిత కంటి వైద్యా పరీక్షలు నిర్వహించి చికిత్సలు అవసరం వున్నా వారికి బెంగుళూరు లోని శంకర కంటి ఆసుపత్రి లో ఉచితంగానే శస్త్ర చికిత్స లు నిర్వహించడం పట్ల మండల ప్రజలు ఎలాంటి ఖర్చు లు లేకుండా శస్త్ర చికిత్స లు పొందిన ప్రజలు జడ్పీటీసీ ఉమేష్ చేసిన సేవలను అభినందిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా దాదాపు 500 మంది వరకు కంటి శస్త్ర చికిత్స లు చేయించినట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. బుధవారం నిర్వహించిన 150 మంది వైద్యాపరీక్షల్లో 50 మందికి కంటి పరీక్షలు అవసరమని గుర్తించి బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కి శస్త్ర చికిత్స లకు ప్రత్యేక బస్ లో తరలించారు. అదేవిదంగా గతంలో వైద్యాపరీక్షలు నిర్వహించిన 70 మందికి కంటి అద్దాలను ఈసందర్బంగా పంపిణి చేశారు. మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి వైద్యాపరీక్ష లు నిర్వహించడం మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈకార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జెసి పవన్ రెడ్డి భేటి..

- ఏపీలో రాజకీయ పరిస్థితులు, నీటివాటాలపై చర్చ..
- రాయలసీమలో ఐటి రంగం అభివృద్ధికి సహకరించండి..
- ఏపీలో టిడిపి అధికారంలోకి వస్తే సమన్వయంతో పనిచేద్దాం..
- సీఎం రేవంత్‌ను కోరిన జెసి పవన్‌రెడ్డి..

**అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అనంతపురము ఎంపీ జెసి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. రెవంత్‌రెడ్డి సీఎం అయిన తరువాత జెసి పవన్‌రెడ్డి కలవడం ఇదే తొలిసారి. ఇరువురు ముందు నుంచి మంచి స్నేహితులు కావడంతో కలసినట్లు చెబుతున్నా త్వరలోనే ఏపీలో ఎన్నికలు జరగనుండటంతో ఈ బేటికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. బేటిలో అనేక అంశాలపై చర్చించినట్లు సమచారం. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ సరిహద్దులోని ఉన్న శ్రీశైలం జలాశయంలో కృష్ణా జలాల వాటాలు పంపకంలో కొన్ని సంవత్సరాలుగా ఇరు రాష్ట్రాల మధ్య గొడవలు, ఘర్షణ వాతావారణం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వం మారడటంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఇరు రాష్ట్రాల మధ్య జల జగడం లేకుండా సమరస్యంగా కూర్చోని నీటి పంపకాల్లో ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండా పరిష్కారించేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డిని జెసి పవన్‌రెడ్డి కోరారు. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని



రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలో ఐటి రంగం వెనుకబడి ఉందని,నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక నగరాలు, పట్టణాలకు వలసలు వెళుతున్నారని, రాయలసీమ జిల్లాల్లో కూడా ఐటీ రంగం అభివృద్ధి చెందడానికి, పరిశ్రమలు రావాడానికి తోడ్పాటును అందించాలని సీఎం రేవంత్‌రెడ్డిని జెసి పవన్‌రెడ్డి కోరారు. భేటి తరువాత జెసి పవన్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లోని అభివృద్ధి కుంటుపడిందని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీలో అధికారంలోకి రానుందని, అధికారంలో వచ్చాక ఇరు రాష్ట్రాలు సమన్వయంతో కలసి పనిచేసి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లనున్నట్లు పవన్‌రెడ్డి తెలిపారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# బీసీవై పార్టీని గెలిపిస్తే బీసీ, కాపు, దళితులను సీఎం చేస్తా..

- రాయలసీమ అభివృద్ధికి ఈ ప్రాంత ముఖ్యమంత్రులు చేసిందేమి లేదు
- వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి నిల్... దోపిడి ఫుల్
- రాయలసీమ గర్జన మహాసభలో బీసీవైపార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : బిసివై పార్టీ అధికారంలోకి బిసిలను రెండేళ్లు, కాపులను రెండేళ్లు, దళితులను ఏడాది కాలం సిఎం కుర్చీ లో కూర్చోపెడతానని ఆ పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ప్రకటించారు. బుధవారం అనంతపురంలో జరిగిన రాయలసీమ గర్జన మహాసభలో ఆయన ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. దళితులను, కాపులను, బిసిలను ముఖ్యమంత్రి చేసే దమ్ము ఏ పార్టీలకైనా ఉందా? అంటూ సవాల్ విసిరారు. అత్యధిక ముఖ్యమంత్రులను అందించిన ప్రాంతం రాయలసీమ ప్రాంతమైనప్పటికి ఈ ప్రాంతంలో రైతుల పరిస్థితి మారలేదన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరకలేదన్నారు. రాయలసీమ ప్రాంతంలో గత కొన్ని దశాబ్దాల కాలం నుండి ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాయలసీమ ప్రాంతంలో హంద్రీనీవా ప్రాజెక్టు ఉమ్మడి చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు నీళ్లు అందించే ప్రాజెక్టును ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు. రాయలసీమలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సంకల్పము ఏ ఒక్క నాయకుడికి ఏ ఒక్క ప్రభుత్వానికి లేదన్నారు. వెనుకబడిన రాయలసీమలో ఇక్కడ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉన్నా.. ఏ నాయకుడు చేయలేదన్నారు. 2019లో తప్పుడు హామీలతో తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి



వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము ప్రాజెక్టుల పేరు చెప్పి వేల కోట్ల రూపాయలు లూటీ చేశారన్నారు. ఈ ప్రాంతంలో దోపిడీ చేశారు తప్ప ఈ ప్రాంతంలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రం మొత్తం మీద వైయస్ జగన్మోహన్ రెడ్డి సుమారు 37 వేల కోట్ల రూపాయలు లూటీ చేసిన దద్దమ్మ ఈ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. రాయలసీమకు ఎంత ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థ వస్తే పెద్ద రాష్ట్రాలకు తరలించినప్పుడు అడ్డుకోలేని చేతకాని దద్దమ్మ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మూడు రాజధానులు అని చెప్పి ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేసింది జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కృష్ణా నదికి సంబంధించిన ట్రిబ్యునల్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ముందుకొస్తే కర్నూలులో వద్దని నిన్ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయమని చెప్పిన దద్దమ్మ ఈ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శేషాచలం అడవుల్లో ఉన్న ఎర్రచందనం మొత్తాన్ని లూటీ చేశారు. చివరకు తిరుమల శ్రీవారి డబ్బునూ దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. వీటన్నింటికీ చరమగీతం పాడి, సీమను అభివృద్ధి చేయాలంటే అన్ని వర్గాలకు మేలు చేసే బిసివై పార్టీకి మద్దతు పలకాలని, చెరకు రైతు గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని అని రామచంద్రయాదవ్ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. ఈ సభలో బీసీవైపీ పార్టీ రాయలసీమ జిల్లాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


### డిమాండ్లు పరిష్కరించమంటే

# ఎస్మా ప్రయోగిస్తారా?

### - మాజీ మంత్రి పరిటాల సునీత

మేజర్ న్యూస్, రామగిరి :

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని అంగన్వాడీలు సమ్మె చేస్తూ ఉంటే వారిపై ఎస్మా ప్రయోగిస్తారా? అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె దీక్షా శిబిరంలో మాజీ మంత్రి పాల్గొని వారికి మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలియజేశారు. ప్రభుత్వం ఎస్మా నోటీసులు ఇవ్వడంపై అంగన్వాడీలతో చర్చించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 9,294 మంది అంగన్వాడీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. విధుల్లో చేరకపోతే తొలగిస్తారా అంటూ ప్రశ్నించారు? ఎన్నికలకు ముందు పాదయాత్రలో పక్క రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా వేతనం ఇస్తామని చెప్పిన జగన్ ఆ మాట తప్పడమే కాకుండా ఇచ్చిన హామీ గురించి అడుగుతుంటే కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అక్క చెల్లమ్మలకు అండగా ఉన్నానని చెప్పే జగన్ ఇప్పుడు అక్క చెల్లమ్మలను రోడ్డున పడితే పట్టించుకోలేదన్నారు. వైసిపి పార్టీని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.



### మళ్ళీ జగన్‌ను సిఎం చేయడమే

# లక్ష్యంగా పని చేద్దాం : మెట్టు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** త్వరలో జరగబోయే సర్వత్రిక ఎన్నికల్లో మనమందరం కష్టపడి జగన్ ను రెండో ముఖ్యమంత్రి గా గెలిపించడానికి కృషి చేద్దాం అని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన రాయదుర్గం పట్టణంలోని 8వ వార్డ్ మరియు 10వ వార్డ్ పర్యటన లో భాగంగా 10వ వార్డ్ కౌన్సిలర్ ఏటూరి అనిత నివాసానికి వచ్చారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మళ్ళీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని సిఎం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నియోజకవర్గం ప్రజలకు. కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్బంగా ఏటూరి మహేష్ శాలువా కప్పి,పూలమాల వేసి సన్మానించారు, ఈ కార్యక్రమం లో పట్టణ కన్వీనర్ ఆరవ శివప్ప, వైస్ చైర్మన్ వలి బాషా,పోరాలు శివ, నిజం తదితరులు పాల్గొన్నారు.



### పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని

# మర్యాదపూర్వకంగా కలిసిన వెన్నపూస రవీంద్రారెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వైసిపి రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసిపి నాయకులు వెన్నపూస రవీంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని లేపాక్షి లో ఆయన పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డితో కాసేపు మాట్లాడారు. ఉమ్మడి అనంతపు రం జిల్లాలోని 14 సీట్లకు 14 సీట్లు వైసిపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెన్నపూస రవీంద్రారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ఒక నిండు ప్రాణాల్ని కాపాడిన డాక్టర్ శివానంద



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడిపల్లి గ్రామం చెరువు సమీపాన ఒక పొలంలో మూడు రోజులుగా జీవచ్ఛవంలా అక్కడే పడి ఉన్న ఓ అనాథ వృద్ధుడికి డాక్టర్ శివానంద చికిత్స అందించి ప్రాణం పోశారు. మతిస్థిమితం లేక ఓ అనాథ వృద్ధుడు వారం రోజులుగా ఎం ఎం పాల్యం,అగళి గ్రామంలో భిక్షాటన చేస్తూ కనిపించేవాడని స్థానికులు తెలిపారు. అయితే 3 రోజులుగా అన్నము, నీళు లేక రాత్రి పగలు ఒకేచోట పొలంలో ఉంటూ స్పృహ తప్పి పడిపోయి,అపస్మారక స్థితిలో చలిలో వణుకుతూ గ్రామస్తుల కంటపడగా స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది అక్కడికి చేరుకొని అనాథ వృద్ధుడిని అగళి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ శివానంద తన సిబ్బందితో గంటసేపు కష్టపడి ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్య చికిత్స కొరకు మడకశిరకు 108 లో ఆ వృద్ధుడిని తరలించినట్లు డాక్టర్ శివానంద తెలిపాడు.

## పుట్టపర్తి - కదిరి మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని ప్రయాణికుల విన్నపం..




నల్లమాడ, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా కేంద్రానికి వివిధ ప్రాంతాల నుంచి అనేక సమస్యలపై ప్రజలు, శ్రీ సత్య సాయి బాబా భక్తులు పుట్టపర్తికి రావడానికి అనేక ఇబ్బందులకు గురవు తున్నారు. ప్రతినిత్యం జిల్లా కేంద్రం రావడానికి సుదూర ప్రాంతాల నుండి ఉదయమే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా కదిరి పట్టణం నుంచి పుట్టపర్తికి ఎక్స్ప్రెస్ సర్వీస్ లేకపోవడం చేత ఆర్డినరీ బస్సుల్లో ప్రయాణం చేయాలి. కేవలం 40 కిలోమీటర్ల దూరం దాదాపు రెండు గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపో తున్నారు. ఎక్స్ప్రెస్ బస్సులు లేని కారణంగా ప్రయాణం చేయాలంటే బేజారు పడి, మానసికంగా ఇబ్బందులకు గురవు తున్నారు. అంతేకా కుండా పుట్టపర్తి సమీపాన ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లాల్సిన వారు కూడా ఇబ్బందులు గురవుతు న్నారు. ఉన్నతాధి కారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా కేంద్రానికి ఎక్స్ప్రెస్ సర్వీసులు నడిపేం దుకు చర్యల చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. ఆర్టీసీ జిల్లా రవాణా అధికారి సైతం కదిరి పుట్టపర్తి బస్సు నడపడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా సాయి భక్తులు సైతం ఇటీవల కాలంలో రద్దీ పెరగడంతో కాలానుగు ణంగా మంచి కండిషన్ కలిగిన బస్సులు ఏర్పాటు చేసి భక్తుల సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిరోజు ఇదే మార్గం లో వివిధ వాహనా లలో ప్రభుత్వ అధికారులు తరలి వెళ్లడం జరుగుతోంది.అయితే చిన్నచితక ఉద్యోగులు బస్సులను ఆశ్రయించి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంది. అంతే కాకుండా ప్రస్తుతం నడుస్తున్న ఆర్టీసీ బస్సులు సమయపాలన ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతు న్నారు. ఒక్కొక్కసారి బస్సు వెనుక బస్సు రావడంతో సుమారు గంట సమయం కూడా బస్సులో ఆలస్యం అవుతున్నాయి. కదిరి- పుట్టపర్తి జిల్లా కేంద్రా నికి ఎక్స్ప్రెస్ సర్వీస్ నడిపితే ఆట అధికారులకు ఇటు ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని ప్రయాణికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## డిఈవో ఆదేశాలు రఘు ఇంగ్లీషు మీడియం స్కూల్‌కు వర్తించవా ?

**- సెలవుల్లోను విద్యార్థులకు తరగతుల నిర్వహణ**

**- సీజ్ చేయాలని డిఈవోకు వినతిపత్రం అందచేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించినప్పటికి నగరంలోని సంగమేశ్వర నగర్‌లో ఉన్న రఘు ఇంగ్లీషు మీడియం స్కూల్ యాజమన్యం బుధవారం యధేచ్ఛగా తరగతులు నిర్వహించారని, వెంటనే ఆ స్కూల్‌ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిఈవో వి.నాగరాజుకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 9నుంచి18వరకు సంక్రాంతి పండుగ సెలవుల్లో ప్రకటించించినప్పటికి రఘు సైనిక్ స్కూల్ మాత్రం విద్యార్థులకు సెలవులు ప్రకటించకుండగా ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కుతూ విద్యార్థులకు యధావిధిగా తరగతులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల్ని మానసికంగా నైతికంగా ఒత్తిడికి గురి చేస్తున్న రఘు సైనిక స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. అంతే కాకుండా స్కూల్ యాజమన్యం రఘు ఇంటర్‌నేషనల్ స్కూల్‌తో బయట ప్రచారం చేసుకుంటుందని, ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థి తల్లిదండ్రులకు మాయ మాటలు చెబుతూ విద్యార్థులు తల్లిదండ్రుల నుండి వేల లక్షల రూపాయలు వసూలు చేసుకునే ప్రయత్నంలో భాగంగా ముందస్తు అడ్మిషన్లను రఘు సైనిక్ స్కూల్ ప్రారంభించిందని డిఈవో వి.నాగరాజుకు వివరించారు. రఘు సైనిక్ స్కూల్‌కు పూర్తిస్థాయిలో అనుమతి లేకపోయినా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం కూడా స్పందించి చర్యలు తీసుకోకపోవడం దౌర్భాగ్యమన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రఘు సైనిక్ స్కూల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధు, గిరి, నగర అధ్యక్షుడు భీమేష్ తదితరులు పాల్గొన్నారు.







## ఆందోళనలతో దద్దరిల్లిన పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణం

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సమస్యల పరిష్కారం కొరకు ఒకవైపు అంగన్వాడీ కార్యకర్తలు, మరోవైపు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలతో పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణం దద్దరిల్లింది. బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు వినూత్నంగా నిరసనలు వ్యక్తం చేస్తూ ఆందోళనలు నిర్వహించారు. 30వ రోజు నిరసనలో భాగంగా మడకశిర, గుడిబండ, పెనుకొండ డివిజన్లకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద కళశాలతో ముగ్గులు ఏర్పాటు చేసి వాటి చుట్టూ బతుకమ్మ పాటలు పాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీ మహిళలు రిబ్బన్లు కట్టుకొని పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ప్రభుత్వానికి ఇక చరమగీతం పడతామంటూ నినాదాలు చేశారు. వందలాది మంది అంగన్వాడి మహిళలు ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి మహిళల నిరసన ప్రాంగణం ప్రక్కనే సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ నిరసనలో భాగంగా భూతలప్ప వేషధారణతో నిరసన కొనసాగించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు మంత్రి బోత్స సత్యనారాయణ చిత్రపటాన్ని భూతలప్ప వేషధారణతో మెడలో వేసుకుని, ఉద్యోగులను తొక్కుతూ వెళ్లే నిరసన ప్రదర్శన నిర్వహించారు. గత 20 రోజులుగా విధులు బహిష్కరించి నిరసనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం శోచనీయమని సమగ్ర శిక్ష ఉద్యోగులు వాపోయారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉల్లేకెర గ్రామంలో వక్కలిగ కులానికి చెందిన హనుమంత రాయప్ప( 63) తన పొలానికి సమీపన వంక కాలువలో అనుమానాస్పస్థితిలో మృతి చెందాడు. ఎస్సై లావణ్య , మృతుని భార్య సన్నతాయమ్మ తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతుని భార్య సన్నతాయమ్మ తన కుమారుడితో కలిసి బెంగళూరులో నివాసం ఉంటుండగా తన భర్త ఒక్కడే స్వగ్రామమైన ఉల్లేకెర గ్రామంలో కూలీ పని చేసుకుంటూ నివసిస్తూ ఉండేవాడు. తన వృద్ధాప్య పింఛన్ పొందేందుకు ఒకటవ తారీఖు ఎప్పుడొస్తుందని తనతో ఫోన్ లో ఈనెల 3వ తేదీ బుధవారం నా భర్తతో మాట్లాడినట్లు ఆమె తెలిపింది. ఆదివారం నుంచి తాను ఫోన్ చేస్తున్న ఫోన్ లిఫ్ట్ చేయలేదని తన కూతురు అల్లుడ్ని ఇంటి దగ్గరికి వెళ్లి చూడాలని తెలపగా వారు తాళం వేసి ఉందని కూతురు తెలిపిందన్నారు. మరి ఎక్కడికి వెళ్లి ఉంటాడని బెంగళూరు నుంచి వచ్చి వెతుకుతుండగా ఇంతలో గ్రామస్తులు వంక కాలువలో గుర్తు తెలియని శవం పడి ఉందని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేశారు. అక్కడికి కుటుంబీకులు వెళ్లి దుస్తులు చెప్పులు పరిశీలించగా తన భర్త కు చెందినవేనని భార్య సన్నతా యమ్మ గుర్తించింది. మృతుని భార్య మాట్లాడుతూ గ్రామంలో పాత గొడవలో సర్పంచ్ ఎన్నికల్లో ట్రాక్టర్ కు అగ్గిపెట్టడని నా భర్త హ నుమంతరాయప్పపై పోలీసు స్టేషన్ లో కేసు నమోదై నిందితుడిగా ఉన్నాడని తెలిపింది. గత నెల 12వ తేదీన కోర్టుకు హాజరై వచ్చాడని ఈనెల మళ్లీ 24వ తేదీన కోర్టుకు వెళ్లాల్సి ఉండేదన్నారు. ఈ మధ్యన ఓ కానిస్టేబుల్ ఇంటికి వచ్చి నా భర్తను బెదిరించి కోర్టులో నీకు శిక్ష పడుతుంది అని,కర్నూలు జైలుకు వేస్తారని చెప్పాడని నా భర్త నాతో ఫోన్లో మాట్లాడినట్లు సన్నతాయమ్మ తెలిపింది. ఈ మధ్యలో ఏమి జరిగిందో తమకు తెలియదని అతని మృతి పై తమకు అనుమానం ఉందని ఆమె తెలిపింది. ఈ సమాచారం అందుకున్న అగళి ఎస్ఐ లావణ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. చనిపోయి పది రోజులు కావస్తుండడంతో మడకశిర డాక్టర్లను రప్పించి పోస్టు మార్టం అక్కడే నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు.

## నెల రోజులుగా అంగన్వాడీల సమ్మె..

**- ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలి**




కదిరి టౌన్, మేజర్ న్యూస్ :

పట్టణంలో అంగ న్వాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మె బుధవారంతో 30వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో పాల్గొని అంగన్వాడి కార్య కర్తలు నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి కార్యకర్తల సమ స్యలను పరిష్కరిం చాలని, ఎస్మాను రద్దు చేయాలని, షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని, పెరుగు తున్న ధరలకు అనుగు ణంగా జీతాలు పెంచా లని నినాదాలు చేసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జివిఎల్ నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్, ఫాజిల్, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, శారద, చంద్రకళ, సుశీల, సువర్ణ, సుజాత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు



బత్తలపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలో నాలుగు రోడ్ల కూడలియందు కదిరికి వెళ్ళటానికి బస్సు కోసం వేచి ఉన్న ఉపాధ్యాయుడు చిరంజీవి నాలుగు రోడ్ల కూడలిలో ఓ వికలాంగ వృద్ధుడు తన త్రిచక్ర వాహనాన్ని నడుపుటకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించిన ఉపాధ్యాయుడు చిరంజీవి మానవతా దృక్పథంతో ఆ సైకిల్ ని ఆయన వెళ్లాల్సిన గమ్యం వరకు నెట్టుకుంటూ వెళ్ళాడు. మానవత్వం చాటిన ఉపాధ్యాయుడు చిరంజీవిని పలువురు ప్రశంసించారు.

## 13న ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలో దాదాపు 279 మంది ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో బాధితులకు న్యాయం చేయాలని ఈనెల 13న జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద దళిత, గిరిజన, బేడ బుడగ జంగాల సంఘాలఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 29 రోజులుగా పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అనేక రూపాలలో ధర్నాలు నిర్వహిస్తున్నామని, బాధితులకు న్యాయం జరిగేంత వరకు ఎంతవరకైనా పోరాడుతామని ఆయన తెలిపారు.

## బండి పరశురామ్ జన్మదిన వేడుకలు



శింగనమల మేజర్ న్యూస్ : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురాం జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. దండు శ్రీనివాసులు బండి పరశురామ్ తో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప ,బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి ,తెలుగు రైతు అధికార ప్రతినిధి తలారితిప్పన్న, రంగస్వామి దండు ప్రకాష్,దండు సతీష్ రాయల్, అకులేడు పవన్, సుంకన్న, సోము తదితరులు పాల్గొన్నారు.

## 18న మండల సర్వసభ్య సమావేశం..

రొళ్ల, మేజర్ న్యూస్ :మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో 18న ఉదయం 11 గంటలకు మండల సర్వ సభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీఓ ఆజాద్, ఎంపీపీ కవిత బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈసమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించాలని వారు సూచించారు.

# ద్వాక్రా మహిళల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదు?

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ద్వాక్రా మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వారి ఆర్థిక అభివృద్ధికి చేసింది శూన్యమని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. బుధవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక రాజీవ్ కాలనీ పంచాయతీలోని భగత్ సింగ్ నగర్ లో మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 5వ రోజు జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పర్యటించి అక్కడ సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ స్థానిక ద్వాక్రా మహిళలు మాకు సున్నా వడ్డీ పథకం కింద డబ్బులు పడలేదని జగన్ మోహన్ రెడ్డి మమ్మల్ని నమ్మించి మోసం చేశాడని చెప్పారని అంటూ ఈ కాలనీలో రోడ్డుకి ఇరువైపులా సైడుకాలువలు నిర్మాణం జరగక మురుగునీరు రోడ్లమీదకు చేరి కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురి ఔతున్నరని అంటూ జనసేన టీడీపీ పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోలోని ముఖ్యమైన అంశాలైన దీపం పథకం క్రింద ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూపాయలు 15వేలు ఆర్థిక సహాయం ఆడబిడ్డ నిధి నుంచి 18 సంవత్సారాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు15వందల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని కనుక ప్రతి ఒక్కరూ జనసేన టీడీపీ ఉమ్మడి కూటమిని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 90 గొర్రె పిల్లలు మృతి!

**– రూ.5 లక్షలు నష్టం – విలపించిన గొర్రెల యజమానులు**



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామ సమీపంలో గొర్రెల షెడ్డులో ఉన్న దాదాపు 90 గొర్రె పిల్ల ల పై బుధవారం వీధి కుక్కలు దాడి చేయడంతో అక్కడి కక్కడే గొర్రె పిల్లలు మృతి చెందినట్లు బాధిత గొర్రెల యజమానులు బోరున విలిపించారు. వివరా ల్లోకి వెళితే .... ధర్మవరం నియోజక వర్గం లోని తాడిమర్రి గ్రామానికి చెందిన శివయ్య, రవి, పోతు లయ్య, నారాయణ స్వామిలు గొర్రెలను అమడగూరు మండ లంలోని మహమ్మ దాబాద్ లో రైతుల పొలాల్లో ఎరువులు కోసం గొర్రెలను పొలా ల్లో గొర్రెల ద్వారా ఎరువులు పొందెం దుకు ఎకరాకు రూ. 7000 చొప్పున ఒప్పందం గుర్తుం చుకొన్నారు. గొర్రెలను పొలాల్లో తోలేవారిని అయితే బుధవారం గొర్రెలు మేతకు వెళ్లగా.. గొర్రె పిల్లలను షెడ్డులో వేసి రైతులు మేత కోసం అడవికి గొర్రెలను తీసుకెళ్లడం జరిగింది. గొర్రె పిల్లల వద్ద ఎవరూ లేకపోవడంతో వీధి కుక్కలు గొర్రెల షెడ్డు పై మా కుమ్ముడిగా విచక్ష ణంగా గొర్రె పిల్లలను దాడి చేయడంతో దాదాపు 90 గొర్రె పిల్లలు మృతి చెందినట్లు యజమానులు కన్నీరు మున్నిర య్యారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ వెంకటరెడ్డి సంఘటనపై రైతుల తో అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం గొర్రెల యజమా నులను ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. తాము గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగించేవారని ఇలా కుక్కల దాడిలో 90 గొర్రె పిల్లలు మృతి చెందడం తీవ్రంగా నష్టపోయామని గొర్రెల రైతులు వాపోయారు. రూ.5 లక్షల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం, ఉన్నతాధి కారులు తమను ఆదుకోవాలని బాధిత గొర్రెల యజమానులు విజ్ఞప్తి చేశారు.